# ఎగ్జిక్యూటివ్ సారాంశము

E.1 నేపథ్యం :

1) భారతదేశం యొక్క రహదారుల మొత్తం నెట్‌వర్క్ 5.48 మిలియన్ కిలోమీటర్లతో ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద మరియు అత్యంత రద్దీగా ఉన్నవి. అవి 65% వస్తుసామాగ్రి, 85% మొత్తము ప్రయాణీకులసేవలతో దేశీయ ప్రాథమిక నెట్‌వర్క్ 116,000 కి.మీ జాతీయ రహదారులలో (NH), రాష్ట్రములకు చెందిన రహదారులు (NH) 160,000 కి.మీ మరియు ముఖ్యమైన ఇతర జిల్లాలకు చెందిన రహదారులు (MDR & ODR) మరియు గ్రామీణ ప్రాంతముల నెట్‌వర్క్ రహదారులతో ఉన్నది. రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (MoRTH) వారిచే రూపకల్పన, నిర్మాణము మరియు నిర్వహణ జరుపబడు బధ్యత కల్గియుంది. ఈ మంత్రిత్వశాఖ వారు జాతీయ విధి విధానములను మరియు రోడ్డు రవాణా చట్టములను తయారు చేయుదురు.

(2) గత 60 సం॥లుగా వాహనముల సంఖ్య 10.8% వృద్ధిరేటుతో (CAGR) పెరిగి రహదారుల నెట్‌వర్క్‌పై ఒత్తిడి కల్గిస్తోంది. ప్రస్తుత ప్రయాణీకుల రద్దీ 12,000 బిలియన& పాసింజర్ కిలోమీటర్ (BPKM) మరియు 2032వ సంవత్సరానికి 15% వృద్ధి రేటుతో 168,000 బిపికెఎంగా అంచనాలు వేయబడినది. ప్రస్తుతము వస్తు రవాణా రద్దీ 2,000 బిలియన్ టన్ కి.మీ (BTKM) గానూ మరియు 9.7% అభివృద్ధి రేటుతో 13,000 బి.టి.కె.ఎం.గా సం॥ 2032కి అంచనా అయితే ఈ వృద్ధిరేటుకు భిన్నంగా జాతీయ రహదారుల నెట్‌వర్క్ కేవలం మొత్తము రహదారి నెట్‌వర్క్‌తో 2% మాత్రమే ఉండి, 40% రహదారి రద్దీతోనూ, కేవలం 2.2% వృద్ధితో గత 60 సం॥లుగా ఉండి మరియు నెట్‌వర్క్ దారులలో 40% దయనీయ స్థితిలోనూ ఉన్నవి.

(3) భారత ప్రభుత్వము వారు 1998 సం॥లో NHDP పథకం ద్వారా 56,000 కి.మీ యున్న జాతీయ రహదారుల అభివృద్ధి 7 ఫేజ్ లలో విస్తరించిన అతిపెద్ద విదానం (సుమారు $50 బిలియన్ విలువ) జాతీయ రహదారుల అధారిటీ (NHAI) ద్వారా మోర్త్ (ఈ మంత్రిత్వ శాఖ వారి స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన సంస్థ) వారిచే ఇప్పటివరకు ప్రాధమికంగా చేయబడినది. ఈ విధానం ద్వారా నాలుగు / ఆరు లైన్లతో ఉన్న గోల్డెన్ క్వాడ్రిలేటరల్ జాతీయ రహదారులు నాలుగు మెట్రో నగరములు డిల్లీ, ముంబాయి, చెన్నై మరియు కోల్‌కత్తా మరియు ఉత్తరం - దక్షిణం మరియు తూర్పు - పడమర కారిడార్లలను అనుసంధానం చేయబడినవి.

4) NHDP పథకం ద్వారా కలుపబడిన జాతీయ రహదారులు NHDP నెట్‌వర్క్‌లో లేనివి కూడా, అధిక రహదారులు నాణ్యత లేని మరియు సామర్ధ్యం (ఒకటి / మధ్యస్థ / రెండు లైన్ల వెడల్పు)తో ఉండి, ప్రస్తుతము ప్రమాదకర, ప్రయాణ పరిస్థితులు కల్గియున్నవి. భారత ప్రభుత్వము వారు ఇటీవలనే కొన్ని నిర్దిష్ట పథకములను ఈ రహదారుల కొరకు ప్రవేశపెట్టినారు. ఈ రహదారులు దేశ గ్రామీణ అంతర్గత ప్రాంతములను కలుపుతూ, ప్రభుత్వ లక్ష్యం అగు సమాన సమ్మిళిత అభివృద్ధికి అతి కీలకమై ఉన్నవి. ఈ అన్ని విధాన రూపకల్పన అభివృద్ధి ప్రపంచబ్యాంక్ వారి ఆర్ధిక సహాయముతో జాతీయ రహదారుల పరస్పరము కలుపు పథకములోని భాగమై ఉన్నది.

5) ఈ విభాగము ఇంకనూ అనేక పెద్ద సవాళ్ళు ముఖ్యంగా సమర్ధవంతమైన వస్తువాహన రవాణా సంబంధించి MoRTH వారిచే భారతమాల పరియోజన ప్రోగ్రామ్ (BPP) ప్రవేశపెట్బడినది. ప్రధాన ఉద్దేశం ఇప్పటికే ఉన్న మోళిక వసతులు, అనేక పద్దతుల / విధానముల ఏకకరణ సహాయం, రద్దీ నందు అడ్డంకులు లేకుండా సాగు, 550 జిల్లాలను కలుపుటతో సహా, లాజిస్టిక్స్ పెరఫార్మెన్స్ ఇండెక్స్ (LPI) అభివృద్ధి చేయుట, ఉపాధి కల్పన. అంతేకాకుండా, సుమారు 26,000 కిమీ ఎకనిమిక్ కారిడార్ అభివృద్ధి, 8000 కిమీ అంతర్గత కారిడార్స్ 7500 కిమీ ఫీడర్ రోడ్లు, 1800 కిమీ ఎక్స్‌ప్రెస్ వేస్ 1300 కిమీ పోర్ట్ కన్కెక్టివిటీ రహదారులు, 2000 కిమ కోస్టల్ దారులు, 2000 కిమీ అంతర్జాతీయ అనుసంధాన దారులతో 3300 కిమీ సరిహద్దు దారులతో, 28 రింగ్‌రోడ్స్, 35 లాజిస్టిక్ పార్కులు,మరియు అభివృద్ధి చేసిన 66 అత్యంత రద్దీ ప్రాంతములు మరియు 125 ఛోక్ ప్రాంతం

E.2 హరిత జాతీయ రహదారుల కారిడార్ ప్రాజెక్టు :

6) ఈ మౌళిక వసతుల కల్పనతో రవాణా సదుపాయములు కొంతమేరకు అభివృద్ధి సాదించిననూ, నిరంతరము సాగే ఈ రద్దీ, ఆటంకములు లేని సాఫీగా సాగే ప్రయాణముల కొరకు మరింత చేయవలసి ఉంది, ప్రాధమికంగా జాతీయ రహదారుల (NH) అనుసంధానం పైన మాత్రమే ఎక్కువగా దృష్టి పెట్టటంతో మౌళిక వసతుల కల్పన మరింతగా చేయవలసిన అభివృద్ధిపై తగినంత శ్రద్ధ వహించబడలేదు.

7) NHDP కాని నెట్‌వర్క్ రహదారులు ట్రంక్ రవాణాపై కాక, ఫీడర్ మార్గంలో కారిడార్ ద్వారా ప్రవేశం కల్గి ఉంది. అంతేకాక సామర్ధ్యానికి మించిన అనేక అవరోధాలు, సరియగు నిర్వహణ లేకపోవటం, వాతావరణం లోని తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు ఈ ఏర్పాటు చేసిన మౌళిక వసతులపై ప్రభావం చూపి తద్వారా వాహన నిర్వాహణ భారం మరింతగా పెరుగుతోంది. అందువలన వస్తు రవాణా భారతదేశంలో అత్యధిక మూల్యం (GDPలో 14%, అభివృద్ధి చెందిన దేశాలలో ఇది 8-9% మాత్రమే). రహదారుల నెట్‌వర్క్ సమగ్రంగా సరియైన విధంగా ఇతర పద్దతులైన రవాణాలతో ఇవి కలవకపోవటంతో నగరాలలోని ముఖ్యమైన కూడళ్ళలో అత్యంత రద్దీ స్థలముగా మారుచున్నవి. అందువలన ఏకీకృతమైన విధాన నిర్ణయం ద్వారా మాత్రమే నిరంతరాయంగా సాగే వస్తు ప్రజా రావాణా వ్యవస్థలను నిర్మించవలసి యుంటుంది.

Print to PDF without this message by purchasing novaPDF (http://www.novapdf.com/)

8) (GNHCP) హరిత జాతీయ రహదారుల కారిడార్ ప్రాజెక్టు వారు భారత ప్రభుత్వము వారి భారతమాల పరియోజన ద్వారా భారతీయ రహదారులు మరింత సమర్థవంతమైన, సురక్షితమైన, అధిక సామర్థ్యంతో ఉన్న రహదారులు అభివృద్ధి ఆశయములతో తమ సహజ వనరులు మరియు పెట్టుబడులను మరింత మెరుగైన దృష్టితో, అటువంటి గుర్తింపు కొరకు రహదారులు (సబ్-ప్రాజెక్ట్స్) విధానం లోనివి, ఈ దిగువ చెప్పబడినవి.

**GNHCP క్రింద ప్రతిపాదిత జాతీయ రహదారుల సెక్షన్స్**

| వ. నెం. | రాష్ట్రం | జాతీయ రహదారి | సెక్షన్ | పొడవు (కి.మీలలో) | జిల్లాలు | కాంట్రాక్ట్ ప్యాకేజెస్ (నెం.) |
|---|---|---|---|---|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ | NH-516E | బొవడ నుండి విజయనగరం | 26.94 | విశాఖపట్నం మరియు విజయనగరం | 1 |
| 2. | ఆంధ్రప్రదేశ్ | NH-516E | పాడూరు నుండి అరకు | 49.37 | విశాఖపట్నం | 2 |
| 3. | ఆంధ్రప్రదేశ్ | NH-516E | కొయ్యూరు నుండి పాడేరు | 133.43 | విశాఖపట్నం | 3 |
| 4. | హిమాచల్ప్రదేశ్ | NH-707 | పొంటసామిబ్ నుండి గుమ్మ | 94.99 | సర్మౌర్, సిమ్లా | 4 |
| 5. | హిమాచల్ప్రదేశ్ | NH-707 | గుమ్మ నుండి ఫెదిజ్ | 9.80 | సిమ్లా | 1 |
| 6. | హిమాచల్ప్రదేశ్ | NH-707 | హమిపూర్ నుండి మండి | 109.42 | హమిర్పూర్, మండి | 3 |
| 7. | రాజస్థాన్ | NH-158 | రాస్-బేవర్-మండల్ | 116.75 | పాలి, అజ్మీర్, రాజ్సమండ్ & బిల్వర | 3 |
| 8. | ఉత్తర్ప్రదేశ్ | NH-730C & NH-731K | బేవర్ నుండి పిలిబిత్ | 183.43 | ఎట్టవ | 4 |
| 9. | ఉత్తర్ప్రదేశ్ | NH-92 | బివర్ నుండి ఎట్టావా | 57.35 | | 2 |

9) భారత ప్రభుత్వము వారి పేదరిక నిర్మూలన పథకము యొక్క ఆశయములను మరియు కనీస ప్రాథమిక అవసరములు అందరి పౌరులకు అందుబాటులోకి వచ్చే విదంగా ఈ పని చేయవలసి ఉంటుంది. ఇందులోని ప్రాథమిక అంశం రోడ్ పేవ్మెంట్. మరింత బలోపేతం చేసి, రెండు లైను / రెండు లైన్ల ప్రమాణాలతో అభివృద్ధి / హరిత ప్రకృతికి ఏ మాత్రం నష్టం కల్గని రీతిలో చేయవలసి ఉంటుంది.

10) ఆంధ్రప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రములలోని సుమారు 782 కి.మీటర్లు పెంపుదల, ఉన్నతి మరియు నిర్వహణలతో నిర్ణయించిన ప్రస్తుత జాతీయ రహదారులు (9 సబ్-ప్రాజెక్టు) కూడా కలిపి ఉన్నది. ఈ మొత్తం ప్రక్రియ 15 జిల్లాలకు చెందినదై, 23 వివిధ ఒప్పంద ప్యాకేజీల ద్వారా అమలు చేయబడును.

11) ఈ అన్ని ప్రతిపాదిత జాతీయ రహదారులు యొక్క మార్గములు రూపకల్పన మరియు ఆచరణ ద్వారా ఈ క్రింది ప్రయోజనములకై కారిడార్లు (ఎ) రద్దీ స్థలములను తొలగించుట (బి) నిరంతర, అడ్డంకులు లేని రవాణా వ్యవస్థ (సి) సహజ వనరులు మరింత సమర్థవంతంగా ఉపయోగం ప్రకృతి సరీరక్షణ, అన్ని హరిత రక్షణ ప్రయోజనములు రహదారుల రూపకల్పన మరియు నిర్మాణముల యందు ఈ రూపకల్పన, పూర్తి వివరములతో ప్రాజెక్టు నివేదికలు, ఒప్పంద పత్రములు మరియు వాతావరణ పరిరక్షణ ఏర్పాట్లు, ఈ కారిడార్ల నందు ఉన్న ప్రకారం మిగిలిన భరతమాల పరియోజన మొత్తం కార్యక్రమానికి ఒక నమూనా గానూ, జాతీయ హరిత రహదారుల మిషన్, మోర్త్ వారి కూడా ప్రయోజనకారిగా ఉంటుంది.

<u>E.3 ప్రాజెక్టు అభివృద్ధి ఉద్దేశ్యములు :</u>

12) ప్రాజెక్టు అభివృద్ధి ఉద్దేశ్యము (PDO) ప్రధానంగా హరిత మరియు రోణ, ప్రమాదరహిత జాతీయ రహదారుల కారిడార్స్ మరియు రోడ్డు రవాణా & జాతీయ రహదారులు (MoRTH) వారి సంస్థాగత సామర్థ్యాన్ని పెంపొందించేలా తయారు చేయబడినవి. ప్రతిపాదిత ప్రధాన పిడిఒ సూచికలు వీటితో సహా కలిపి ఉద్దేశించుటమైనది.

ఎ) ప్రాజక్టు రహదారులు సహజవనరుల సామర్థ్యము పెంపు
బి) ఈ ప్రాజెక్టు ఉన్నత దారులు నిర్మాణములో కార్బన్ వాయువుల తగ్గింపు
సి) వాతావరణ / పర్యావరణ మార్పుల కనుగుణమైన నిర్మాణ విధానం
డి) ప్రాజెక్టు ఉన్నత దారులలో వాహన నిర్వహణ ఖర్చుల తగ్గింపు
ఇ) ప్రాజెక్టు ఉన్నత దారులలో ప్రమాదముల తగ్గింపు (ప్రాణనష్టం)
ఎఫ్) విధి విధాన రూపకల్పన, చట్టములు మరియు తగు వ్యవస్థలను మరింత అభివృద్ధి చేసి హరిత పరిరక్షణ

<u>E.4 ప్రాజెక్టు సమూహములు :</u>

13) ఈ ప్రాజెక్టు క్రమబద్ధంగా సంస్థాగతమైన వ్యవస్థలను అభివృద్ధితో హరిత / ప్రమాద రహిత జాతీయ రహదారులు, జ్ఞాన సంపద మూలాల్ని మరింత విశాలంగా రూపకల్పనలో మరింత సమర్థత నిండిన ఒక ముందస్తు విధానముగా ఉపయోగించబడును. ఈ క్రింది విధంగా వాటి అములు ప్రయోజనాల్ని అర్థం చేసుకోవచ్చు.

ఎ) NH అభివృద్ధి, నూతన హరిత ప్రయోజనాలు ప్రధానంగా । అరుదైన ప్రకృతి సంపదలను మరింత సమర్థవంతంగా ఉపయోగం । నిర్మాణ సమయాలలోని, నిర్వహణలోనూ జిహెచ్సి ఉద్గారాలను మరింతగా తగ్గింపు. । జాతీయ రహదారులు మెరుగైన ప్రకృతి మార్పులు తట్టుకొనేలా

Print to PDF without this message by purchasing novaPDF (http://www.novapdf.com/)

బి) జాతీయ రహదారులు రక్షణ వ్యవస్థలను పెంపుదల
సి) విధి విదానముల రూపకల్పనలో హరిత రహదారులు ప్రధానంగా నిర్వహణలో ఈ మూడింటిని గమనించవలెను.

<u>విభాగము "ఎ" : హరిత రహదారుల అభివృద్ధి మరియు నిర్వహణ :</u>

మొత్తం ఖర్చు $ US 1,001 మిలియన్ (IBRD USD 423.95 మిలియన్)

14) సుమారు 782 కిమీ నిర్ణయించిన ప్రస్తుత జాతీయ ఉన్నత రహదారులు 5 సం॥లు అభివృద్ధి నిర్వహణలతో రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరప్రదేశ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను హరిత రహదారులుగా మరియు సహజ వనరులు మరింత సమర్థవంతంగా ఉపయోగించే ముందస్తు కార్యక్రమములతో సహా కలిపి, వాతావరణ పరిరక్షణ, హరిత మరియు రక్షణ విషయములలో మార్గదర్శకం చేయబడే విధంగా ఈ కారిడార్లను రూపకల్పన మరియు నిర్వహణ. ఈ కార్యక్రమము మిగిలిన అన్నీ భారతమాలా పరియోజన కార్యక్రమాలను మార్గదర్శకంగా ఉంటుంది.

15) ఈ విభాగములో ప్రధానంగా (ఎ) నిర్మాణము మరియు నిర్వహణ కొరకు సివిల్ పనులు (బి) నిర్మాణము మరియు నిర్వహణ సమయంలో పర్యవేక్షణ సంప్రదింపుల సేవలు (సి) సలహాదారులు / ప్రభుత్వేతర సంస్థలు మోర్త్ వారికి పునారవాసం పనులలో తగు సహాయం (డి) మొత్తం ప్రాజెక్టు పని విదానములలో సంప్రదింపుల సేవలు (ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్స్) (ఇ) సాంకేతి తనిఖీ సేవలు, ఏకీకృత సామర్ధ తనిఖీలు, సాంకేతిక రూపకల్పనలు, పరిసరాల / సామాజిక చర్యలు, నాణ్యత ప్రమాణముల నమ్మకం (హామీ) మరియు ఋణ మరియు ఇతర ఒప్పంద నియమములు. (ఎఫ్) రహదారి వాడకందారుని సంతృప్తి సర్వే సలహాదారునిచే సాధారణ, మధ్యమ మరియు చివరి స్థాయి వినియోగం, సకారాత్మక / నకారాత్మక మార్పులపై వారి మనోగతం (జి) భూ సేకరణ వ్యవస్థ ఆలోచనలు, చెట్లు నరుకుట, అటవీ నిర్మూలన మరియు ఏజెన్సీ రుసుములు ఈ రుణసదుపాయం సివిల్ పనులలో నిర్మాణములకు 50% మరియు నిర్మాణసమయములందు నిర్మాణ పర్యవేక్షణకు 80% చొప్పున ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ సంప్రదింపులు మరియు సాంకేతిక తనిఖీ సేవలుతో కలిపి, మిగిలిన అన్ని ఖర్చులు ప్రభుత్వము వారి నిధులలో భరించబడును.

<u>విభాగము 'బి' సంస్థాగత సామర్ధ పెంపుదల :</u>

(మొత్తం ఖర్చు : $ US 34.5 మిలియన్, IBRD $ US 27.6 మిలియన్ కలిపి)

16) ఈ విభాగము నందు MoRTHవారి సంస్థాగత సామర్ధ్యము పెంపుదల కొరకు తగు సహాయము చేసి ప్రకృతి వనరులను, వాతావరణ మార్పుల వలన వచ్చు అన్ని అవరోధములు, గ్రీన్‌హౌస్ వాయువులు (GHG) ఉద్గారములు తగ్గింపు, ముఖ్యంగా రవాణా రంగం విధి విధానముల అభివృద్ధి, మార్గదర్శకత్వం, వ్యూహములు, శిక్షణ మరియు వనరుల సామర్ధ్యమును ఏష్పపరచుట, హరిత రక్షణ విషయముల రూకల్పనతో నిర్మాణము మరియు నిర్వహణతో ఉన్న జాతీయ రహదారులు ఇందలి అయిదు (5) ఉప విభాగములు.

(ఎ) ఉప విభాగము : వాతావరణ అనుకూల విధానములు అభివృద్ధి, మార్గదర్శకత్వం, జాతీయ రహదారుల రూపల్పన మరియు నిర్మాణము విధులు (మొత్తం $ US 8 మిలియన్, IBRD $ US 6.4 మిలియన్) ఈ ఉప-విభాగము నందు ఆపద / ప్రమాదముల వలన కలుగు నష్టం అంచనాలు, సుమారు 5,000 కిమీ జాతీయ రహదారుల నెట్‌వర్క్ నందు, వాతావరణ స్వీకరణ విధానము, ముఖ్యమైన ప్రమాణాలు మరియు మాన్యువల్స్, నవీకరణ, ప్రధాన ప్రవంతితో ఉన్న వాతావరణ సామర్ధనముల రూపకల్పన మరియు ఆచరణాత్మకము.

బి) విధానముల అభివృద్ధి, చట్టపరమైన మరియు వ్యవస్థలతో రవాణా రంగం ద్వారా విడుదలయ్యే ఉద్గారాలను (మొత్తం $ US 2 మిలియన్, IBRD $ US 1.6 మిలియన్) మరింత తగ్గింపు కొరకు, రవాణా రంగం యొక్క మొత్తం పరిమాణం, వాహనముల రాకపోకల కదలికల సంబంధించి మొత్తం అన్ని జాతీయ రహదారుల నెట్‌వర్క్‌లను అధ్యయనం చేయుట ద్వారా మరింత సమర్ధవంతమైన భారీ వాహనముల సమర్ధ ఉపయోగం లోని అవరోధాలను, భౌతిక మరియు డిజిటల్ వాహన నిర్వహణ వేదికలు, ఖచ్చితమైన అమలు చేయగల పరిష్కార మార్గాలను, వాహన రావాణా దారులకు మరియు కార్యనిర్వాహకులకు సూచించవచ్చును.

(సి) పరిశోధన మరియు అభివృద్ధితో ప్రధాన ప్రవంతి నందలి వనరుల మరింత సమర్ధ వినియోగం, మరియు హరిత పరిష్కారాలు జాతీయ ఉన్నత రహదారులు రూపకల్పన మరియు నిర్మాణ విధానములు (మొత్తము $ US 1.21 మిలియన్, IBRD $ US 16.8 మిలియన్) వ్యవస్థాగతమైన పర్యవేక్షణ, విశ్లేషణ / మూల్యాంకనములు ఫలితములను నమోదు చేయుటు మొదలగు పనులు అయిదు (5) సం॥లు ఈ ప్రాజెక్టు కొరకు ప్రసిద్ధిగాంచిన విద్యా / పరిశోధన సంస్థలు లేదా విశ్వవిద్యాలయముల ద్వారా ముందస్తు పనులను ఇవ్వబడును. వీరి గమనింపు అంశములను, ప్రమాణములను, మాన్యువర్స్ మరింత తాజాగా చేయవచ్చును.

(డి) ఉప విభాగము బి-4 : మార్గదర్శకముల అభివృద్ధి మరియు ప్రామాణిక పత్రములు, హరిత మరియు భద్రత రహదారులు కొరకు (మొత్తము $ US 1 మిలియన్, IBRD $ US 0.8 మిలియన్) ఆచరణలు పొందు పర్చుట మరియు వ్యత్యాసముల గుర్తింపుతో హరిత మరియు భద్రతా రహదారుల ఏకీకృతం, చేయు ఆచరణలు మరియు నిర్వహణతో, టెంప్లేటు నిబంధనలు మరియు సూచనలలో ఉన్న రూపకల్పన, ఏకీకృతం చేయబడిన హరిత. మరియు భద్రతా రహదారులు, నిర్మాణ పర్యవేక్షణ, బిడ్డింగ్ పత్రములు మరియు ప్రాజెక్టు నిర్వహణ విధి విధానములు, ఇపిసి ఒప్పందములు, ప్రైవేటు రంగం నుండి కూడా రూపకల్పన మరియు నిర్మాణ రంగం నందలి విషయములపై వారి ప్రమేయ (జోక్యం) వంటివి చేర్చబడి ఉంటుంది.

Print to PDF without this message by purchasing novaPDF (http://www.novapdf.com/)

(ఇ) ఉప విభాగము బి-5 : రహదారుల హరిత మరియు భద్రతతో అభివృద్ధి ఏకీకరణ ప్రారంభములు (మొత్తము $ US 2.5 మిలియన్లు, IBRD $ US 2 మిలియన్లు) ఈ విభాగము నందు మోర్త్ వారి ప్రస్తుత 2,500 కి.మీ జాతీయ రహదారుల నెట్‌వర్క్ నందు ఏకీకరణ చేయబడిన హరిత / భద్రతా చర్యలుకు తగు ప్రోత్సాహం అందించుట.

<u>విభాగము సి : రహదారి భద్రత</u>

(మొత్తం విలువ $ US 59 మిలియన్, IBRD $ US 47.2 మిలియన్‌లు కలిపి)

17) ఇందు MoRTH వారి సామర్థ్య పెంపుదలకు ప్రోత్సాహం, రహదారి భద్రతా నిర్వహణతో ముఖ్యంగా అములు చేయు ప్రమాద సమాచారం, రహదారి భద్రత కొరకు ఉన్న ప్రధాన ఏజెన్సీ (సంస్థ) యొక్క నిర్వహణా బాధ్యతలు, భద్రతా ప్రమాణములు అమలు బలోపేతం చేయుట, అత్యవసర వైద్య సహాయము, సామర్థ్య పెంపు మరియు శిక్షణ. ఈ విభాగములో ఈ క్రింది నాలుగు ఉప-విభాగములు ఉంటాయి.

(ఎ) ఉప విభాగము సి-1 : జాతీయ రహదారుల భద్రతా వ్యవస్థలో ఏకీకరణ చేసిన, రహదారుల ప్రమాదముల సమాచార నిర్వహణ వ్యవస్థ, మరియు పూర్తి మద్దతు (మొత్తం విలువ $ US 37.5 మిలియన్లు డాలర్లు, IBRD $ US 30 మిలియన్లు) ఇందు జాతీయ రహదారులు కలుపు అభివృద్ధి ప్రాజెక్టు నందు ప్రస్తుతము అములలో ఉన్న భద్రతా కార్యక్రమములను ప్రోత్సాహిస్తుంది. ఈ ముగింపు తర్వాత అభివృద్ధి మరియు ఆచరణల యొక్క (ఎ) రహదారి ప్రమాదముల నమోదు మరియు విశ్లేషణ (బి) రహదారుల భద్రతా వ్యవస్థ అమలు కొరకు జాతీయ రహదారుల భద్రతా వ్యవస్థ (సి) కోడ్స్ మరియు మాన్యువల్స్ తాజీకరణ.

(బి) ఉప విభాగము సి-2 : జాతీయ రహదారుల భద్రత బోర్డ్ (మొత్తం $ US 3 మిలియన్, IBRD $ US 2.4 మిలియన్) ఈ ఉప విభాగము నందు జాతీయ రహదారుల భద్రత బోర్డ్ కార్యాచరణలను వ్యవస్థీకరించుటలో ప్రోత్సాహం అందించుట మరియు వారి పనులను, ప్రాథమిక స్థాయిలోనివి, మధ్యంతర సచివలయ సిబ్బంది ద్వారా సహాయపడగలరు. ఈ పనులలో (ఎ) గమనింపు మరియు విశ్లేషణ (బి) MVAA వారి కొరకు నియమములు తయారు చేయుట మరియు (సి) సమాచార విశ్లేషణ మరియు సూచనలు.

(సి) ఉప-విభాగము సి-3 : రహదారుల గస్తీ మరియు అత్యవసర స్పందనతో ప్రాజెక్టు కారిడార్ల బలోపేతం చేయుట (మొత్తం ఖర్చు $ US 16.5 మిలియన్, IBRD $ US 13.2 మిలియన్) ఇందు సంయుక్త అమలు మరియు అత్యవసర వైద్య స్పందనలతో పాటు కీలక ప్రదేశములలో మరింత మెరుగు పర్చిన అమలు మరియు ప్రమాదము తర్వాత రక్షణ, ఈ అవుట్ పోస్టలలో గస్తీ, వాహనములు, అభివృద్ధి (నూతన) ప్రాణ రక్షణలతో ఉన్న అంబులెన్సులు, క్రేన్లు, వాహనములు తొలగించు ట్రక్కులు, సమాచార వ్యవస్థ మరియు పహారా (సర్వేలెన్స్), మరియు ఇతర వేగ నిర్ణయ సామాగ్రి, మద్యం సేవించి వాహన వినియోగం మరియు అన్ని ఇతర ప్రమాదములతో ఉన్న ప్రవర్తనలు, గమనింపు వ్యవస్థలు కల్గిఉంటాయి.

(డి) ఉప-విభాగము సి-4 : సామర్థ్యము పెంపుదల & శిక్షణ (మొత్తము $ US 2 మిలియన్, IBRD $ US 1.6 మిలియన్) ఈ ఉప-విభాగము నందు MoRTH వారి కార్యాచరణ సంస్థలు మరియు అధికారుల సామర్థ్యము పెంపుదల మరియు శిక్షణల యందు ప్రోత్సాహము, మరియు NRSB వారి కొరకు రహదారుల భద్రత నిర్వహణ, ప్రమాద పరిశోధన, భద్రతా తనికీలు మరియు గమనింపు మరియు విశ్లేషణలతో

<u>E.5 ప్రాజెక్టు ఉపయోగాలు మరియు లబ్దిదారులు :</u>

18) ప్రతిపాదిత జాతీయ రహదారుల ఉన్నతి మరియు నిర్వహణలు యందు ఒక లేక మధ్యమ లేదా ప్రమాణ రెండు లైన్ల పేవ్‌మెంట్లుతో ఉన్న ఆకృతీకరణ, ఈ ప్రాజెక్టు క్రింద సరిగా లేని నిలువు మరియు అడ్డములతో ఉన్న భూప్రాంతములు, అసంబద్ధంగా లేక సరిగా లేని పాదచారుల మార్గములు, చాలినంతగా లేని సామర్థ్యము, ఇరుకుగా మరియు / లేదా బలహీనమైన క్రాస్ డ్రైనేజి (దాటబడిన మురుగునీటి) నిర్మాణములు, లోతట్టుగా, అధిక వరద నీటి స్థాయి క్రిందగా ఉన్న బలహీనమైన చోదక నాణ్యత మరియు ప్రమాదములు జరిగే 'బ్లాక్ స్పాట్స్' అభివృద్ధి పథకంలో భాగంగా రహదారుల మరింత వెడల్పు, పాదచారుల నడక దారులను బలోపేతం చేయటం మరియు విశాలంగా చేయటం, ప్రస్తుత నిర్మాణాలను పునావాసం చేయుట, నూతన నడక మార్గముల నిర్మాణం, మురుగునీటి సౌకర్యములు, బైపాస్ (దారి మళ్ళింపు), ఏకీకరణ, కూడళ్ళ అభివృద్ధి, రహదారుల భద్రతా ప్రమాణాలు చేర్పు మరియు నిర్మాణానంతరం అయిదు (5) సం॥లు నిర్వహణ.

19) ఈ ప్రాజెక్టు ద్వారా మరింత సమర్ధవంతమైన నిర్మాణ సామాగ్రి వినియోగం ద్వారా ఈ రంగంలోని ప్రస్తుత విధానములు (ఆచరణలు)లో మార్పు రావటంలో కొంత సహాయకారిగా, భారతదేశం లోపల మరియు వెలుపల, రహదారుల నిర్వమణ సంస్థలు, నైపుణ్యములు కల్గిన సమాజములు మరియు విద్యావేత్తలు ఈ పరిశోధన అంశములను ఉపయోగించుకొని వనరులు మరింత సమర్ధవంతమైన, ఇంధన వినియోగంలో సమర్ధత, మరియు జిహెచ్‌జి ఉద్గారాల తగ్గింపు కొరకు అనుకవైన / మెరుగైన రూపకల్పనతో నిర్మాణ ప్రమాణాలు ఎక్కువగా, జిహెచ్‌జి ఉద్గారాల వెల్లడి తగ్గుదల కొంతవరకైనను గ్లోబల్ వార్మింగ్ ప్రమాదాలనుండి ఎదుర్కొనేందుకు సహాయకారిగా ఉంటుంది.

20) ఈ రూపకల్పన యందు రహదారుల రక్షణా చర్యలు, కూడళ్ళ అభివృద్ధి, పాదచారుల సౌకర్యములు (నడకదారులు) రక్షణలు, దాటుటకు మొ॥వి, క్రాష్ అడ్డంకులు / అవరోధాలు, వేగ నియంత్రణ చర్యలు (రంబుల్ స్ట్రిప్స్, అవరోధాలు), వీధి వెలుగులు, సూచికలు మరియు గుర్తులు, అడ్డముగా, మరియు నిలువు బూభాగములుతో ఉన్న రహదారుల ఏకీకరణ, ఇరుకుగా ఉన్న కల్వర్టలు అన్నీ విశాలంగా చేయుట అభివృద్ధి చేయబడిన దూర వీక్షణ, ప్రస్తుతము ఉన్న రైలింగ్స్, రక్షణ పిట్టగోడలుతో సహా వంతెనల వద్ద న్నున్న క్రాష్ అవరోధాలతో పునర్నించుటు, వంటివి పొందుపరచబడి అమలు చేయవలెను. ఈ

Print to PDF without this message by purchasing novaPDF (http://www.novapdf.com/)

వివరములు పూర్తిగా వివరముగా ఒప్పంద పత్రములలో పొందు పర్చబడి ఖచ్చితంగా అమలు చేయు ఒక ధర (సొమ్ము) చెల్లింపుగా ఉండవలెను. అదనంగా, ఒప్పంద పత్రములలో రహదారుల రక్షణ తనిఖీ ఒక స్వతంత్ర్య రక్షణ సలహాదారునిచే, అర్హత కలిగిన భద్రతా అధికారి మరియు భద్రతా తనిఖీదారులు గుత్తేదారుని పనిబృంధంలో చేర్చబడి, నిర్మాణ భద్రతా చెక్ లిస్ట్‌ల నెలవారీ నివేదికలు, ప్రమాదముల నివేదికలు, గుత్తేదారు వ్యక్తులు (పనివారు) భీమా నిర్వహణ మరియు థర్ట్‌పార్టీతో, ధ్వంసమైన (పని చేయని) రక్షణ వస్తువుల బాగు చేయించని పక్షంలో జరిమానాలు మొ॥వి చేర్చబడాలి.

E.6 ప్రాజెక్టు విలువ మరియు ఆర్థిక సహాకారం :

21) ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం $ US 1095.75 మిలియన్; అందులో $ US 500 మిలియన్, IBRD వారిచే మిగిలిన మొత్తం $ US 595.75 మిలియన్. భారత ప్రభుత్వము వారిచే ఆర్థిక సహాయము అందించబడును. ఈ దిగువ పట్టికలో విభాగముల ఆర్థిక సహకారం సారాంశము ఇవ్వబడినది. మొత్తం ఋణం $ US 500 మిలియన్ DLIs అనుసంధానిత విధానం ద్వారా, ఫలితాలను సాధింపు (ఖర్చులు ప్రకటలను ఇవి అదనంగా) దృష్టిలో ఉంచుకొని చెల్లింపు చేయబడతాయి.

22) ఈ రుణ సదుపాయ సాధనము ఒక పెట్టుబడి ప్రాజెక్టు ఆర్థిక సహకారంతో వితరణ అనుసంధానిత సూచికలు (IPF-DLI) ఆచరణ పత్రములు, సరియగు ఖర్చులు మరియు ధృవీకరించిన ఫలితముల యొక్క వితరణ అనుసంధానిత సూచికలు ద్వారా మాత్రమే చెల్లింపులు పరిశీలించబడాతాయి. ఇవి అన్నీ పిడిఓ మరియు ఫలితములు మరియు ముఖ్యమైన (కీలకమైన) ఫలితముల సాధన ద్వారా ఏకీకృతం చేయబడును. రెండు విషయములు ప్రతి DLIs క్రింద మంజూరు చేయుటకు పరిగణనలోకి తీసి కొనబడును. (ఎ) మొత్తం సూచికలోని ఈ ప్రత్యేక సూచిక ప్రాముఖ్యత మరియు (బి) మొత్తము ప్రాజెక్టు పనులలో ఈ పంపకం (వితరణ) ద్రవ్య చలామణితో సరిపోల్చి చూచు అవసరం.

23) ఈ GNHCP ప్రాజెక్టు నందు ఈ ప్రాజెక్టు సంబంధిత పెట్టుబడులు (వస్తువులు, పనులు, సంప్రదింపులు కాని ఇతర సేవలు, సంప్రదిపుల సేవలు, శిక్షణ మరియు నిర్వహణ ఖర్చులు) అర్హమైన ఖర్చులుగా ఉన్నవి. ఈ పెట్టుబడులు (ఎ) ఈ ప్రాజెక్టు జీవిత కాలములో అగు కార్యాచరణ మరియు నిర్వహణ ఖర్చులు మరియు జాతీయ రహదారుల మౌలిక వసతుల కల్పన ఖర్చులు. (బి) వనరులు సమర్ధవంతంగా మరియు హరిత సాంకేతికలను తమ రూపకల్పన, నిర్మాణము మరియు నిర్వహణ పని విధానములు యందు పేర్కొనిన (చేర్చబడిన) ప్రైవేటు సంస్థల గుత్తేదారులు, DPR సలహాదారులకు ప్రత్యేక ఇతర ప్రయోజనములు పథకములు. (సి) MoRTH వారి జాతీయ రహదారుల రూపకల్పన, నిర్మాణము మరియు కార్యాచరణ, నిర్వహణల యందు వనరుల సమర్ధత, కొరకు పరిశోధన మరియు వృద్ధి కొరకు సాంకేతిత సహకాం అందించుట. (డి) మరింత మెరుగైన రోడ్ (రహదారి) భద్రతతో కూడిన రూపకల్పన, నిర్మాణము, కార్యాచరణ మరియు నిర్వహణ, జాతీయ రహదారులు, NHIIP ప్రాజెక్టు వారి యొక్క అసంపూర్తి విభాగము (పనులు) ప్రస్తుతపు జరుగు, (iRAD, NHSS) వారిచే స్వీకరించబడును. (ఇ) కార్యాలయము మెరుగుదల, సలహాదారుడు / సిబ్బంది నియామకం మరియు వేతన చెల్లింపులు, ఏకీకృతం చేయబడిన హరిత పరిష్కారములు, వనరుల నైపుణ్యంతో వినియోగం పరిశోధన మరియు రూపకల్పన సామమర్ధ్యము పెంపుతో మరియు హరిత పరిష్కారముల ఏకీకృతం, నూతన సాంకేతిక పర్యవేక్షణ సామాగ్రి (సాధనములు మొ॥వి)

E.7 పర్యావరణ నిర్వహణ కొరకు ముందస్తు నిర్మాణము :

24) ఎక్కడైతే ఈ సబ్-ప్రాజెక్టు అనేక ప్రాంత జిల్లాలుతో, నాలుగు రాష్ట్రముల లోని వివిధ భూగోళిక, నైసర్గిక మరియు సామాజిక - ఆర్థిక పరిస్థితుల మధ్య గల, సందర్భములలో, ఒక పత్రము తయారు చేసి, రూపకల్పన, పథకము మరియు నిర్మాణ విషయముల నందు తగిన పర్యావరణ నిర్వాహణ సిద్ధాంతములు / విధానములు మరియు అనేక సబ్-ప్రాజెక్టుల అమలు కార్యాచరణ చేయవలసిన అవసరం అయిఉన్నది. ఈ సందర్భంలో, ఒక పర్యావరణ నిర్వహణ ముందస్తు నిర్మాణము చేయవలసి ఉంటుంది. సామాజిక అంశములు సరియైన విధంగా అమలు చేయుటకు ఒక ప్రత్యేక / ఇందు కొరకే పునరావాసం పథక నిర్మాణము (ఆర్‌పిఎఫ్) తయారు చేయవలసి ఉంటుంది.

పర్యావరణ నిర్వహణ ముందుస్తు నిర్మాణము ఉద్దేశ్యము మరియు లక్ష్యాలు :

25) అన్ని విషయముల ఏకీకృతం మరియు ఉన్నత ప్రాజెక్టు రూపకల్పన మరియు ఆచరణల కొరకు మంచి పర్యావరణ నిర్వహణ విధానములు అత్యావశ్యకములు, ఈ దృష్టితో, మరింత వివరంగా ఈ క్రింది గమనింపు ఉండవలెను.

1) పర్యావరణ రూపకల్పన, పరిశీలన, అంగీకారము మరియు ఆచరణలతో ఉన్న సబ్-ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం కొరకు, స్పష్టమైన విధానములు మరియు పద్ధతులు ఆవశ్యకమై ఉన్నవి.

2) పర్యావరణ నిర్వహణకై స్పష్టమైన ఆచారణాత్మక రూపకల్పన, పద్ధతులు మరియు ఆచరణల మార్గదర్శకత్వం.

3) పర్యావరణ సంబంధిత సామాజిక అంశాలను పర్యవేక్షణతో అవసరమగు అన్ని నివేదిక పద్ధతులు, పాత్ర మరియు బాధ్యతల గుర్తింపు మరియు

4) ఇఎంఎఫ్ వారి నిబంధనలు విజయవంతంగా అమలు చేయు సంబంధిత వ్యక్తులకు శిక్షణ మరియు సామర్ధ్య పెంపుదలతో సంస్థాగత ఏర్పాట్లు నిర్ణయించుట.

Print to PDF without this message by purchasing novaPDF (http://www.novapdf.com/)

26) కనుక ఇఎంఎఫ్ వారి అమలు మరియు ఆచరణలు ఈ క్రింది విధంగా

1) పర్యావరణ సంబంధిత నిర్ణయిక అన్ని స్థాయిలలో తగు రూపకల్పన, అమలు, ఆచరణ, నిర్వహణ మరియు ప్రతికూల పర్యావరణ సంబంధిత సామాజిక అంశాల గుర్తింపు మరియు / లేదా తగ్గించుటలో తగు తోడ్పాట్లు.

2) సున్నితమైన / సామర్థ్య పర్యావరణ మరియు సామాజిక ఫలితాల కొరకు సరియగు రూపకల్పన మరియు ఆచరణాత్మకములతో ఉన్న సబ్-ప్రాజెక్ట్సు, కార్యాక్రమముల పెంపుదల.

3) పర్యావరణ హానికారకములను సాధ్యమైనంతగా తగ్గింపు ప్రయత్నములు

4) మానవ ఆరోగ్య రక్షణ మరియు

5) సాస్కృతిక ఆస్తులపై ప్రభావం తగ్గింపు

27) నిర్మాణ సమయుములో ఇఎంఎఫ్ వారి ఆదేశములు అమలు మరియు అన్ని అమలగు చట్టములు మరియు నిబంధనలు పాటించటంలో తగు ప్రోత్సాహం మరియు బ్యాంకు వారి విధానములకు అనుగుణంగా ఉన్న పర్యావరణ సంబంధిత విషయములు సాధించుటలో తగు ప్రోత్సాహం :

<u>పర్యావరణ నిర్వహణ ముందస్తు నిర్మాణము యొక్క ముఖ్య సమాచారం :</u>

28) ఇందులో సూత్రములు, లక్ష్యములు మరియు విధనములు ఎన్నిక, నివారించు, తగ్గించు మరియు / లేదా నివారణ చర్యలు ద్వారా ప్రతికూల వాతావరణ ప్రభావములను గూర్చి వివరంగా చెప్పబడినది, ఇందులో అనేక విధానములు, మార్గదర్శకములు మరియు పద్ధతుల ఏకీకరణ ద్వారా, మరియు గుర్తించబడిన ముఖ్యమైన సమస్యలను ఎదుర్కొనే నిర్వహణ పద్దతులు కూడా తెలియపడతాయి. అందుకు అవసరమగు సంస్థాగత ఏర్పాట్లు, పర్యవేక్షణతో, శిక్షణ మరియు సామర్థ్య పెంపుతో సహా, ఈ క్రింద చేర్చబడినవి.

1) భారత ప్రభుత్వ పర్యావరణ చట్టములు, ప్రమాణికములు మరియు విధానములు మరియు ప్రపంచ బ్యాంక్ వారి రక్షణ చర్యలుతో సహా ఈ ప్రాజెక్టు సంబంధితములు.

2) ప్రతిపాదిత సబ్-ప్రాజెక్ట్సులపై పర్యావరణ ప్రభావము విశ్లేషణ మరియు విధి విధానములతో పర్యావరణ నిర్వహణ

3) నిర్ణయించగల పర్యావరణ విధి విధానములు.

4) ఊహించగల పర్యావరణ ప్రభావములు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని విస్తారంగా / తెలిసిన అవరోధాల విశ్లేషణ.

5) అన్ని ఎదుర్కోగల / ఊహించగల (సంభవించగల) ప్రభావములు నిరోధించు / తగ్గించు మరియు నివారణ చర్యలు

6) పర్యావరణ నిర్వహణ కొరకు సంస్థాగత ఏర్పాట్లు, పర్యవేక్షణ మరియు నివేదికలతో సహా.

<u>E.8 విధానం, చట్టం మరియు పరిపాలన ముందస్తు నిర్మాణము :</u>

29) జిఎన్‌హెచ్‌సిపి వారిచే అములగు అన్ని ప్రతిపాదిత సబ్-ప్రాజెక్ట్సు అవసరమగు చట్టములు, నిబంధనలు, ప్రతిపాదిత సబ్-ప్రాజెక్ట్సు పై ప్రభావం చూపగల అన్ని సంబంధిత విషయములను పరిశీలనలో తీసికొనవలెను. అన్ని ప్రతిపాదిత చర్యలు చట్టపరమైన / నిబంధనలలో జాతీయ, రాష్ట్ర లేదా మున్సిపల్ / స్థానిక పద్దతులను పరిగణించవలెను. అదనంగా అంతర్జాతీయ సంస్థ యైన ప్రపంచ బ్యాంక్ వారిచే ఆర్థిక సమాయం పొందుతున్న వలన, వారి మార్గదర్శక నియమములను కూడా ఆచరించవలెను. ఈ విభాగము నందు జిఎన్‌హెచ్‌సిపి వారి చట్టపరమైన ముందస్తు నిర్మాణముల ప్రణాళిక క్రింద సారాంశముగా ఉంది.

<u>ముఖ్యమైన వర్తించే జాతీయ చట్టములు మరియు నిబంధనలు :</u>

30) ఇందలి కొన్ని చట్టముల ప్రధానాంశములు, సవరణలతో ఉన్న, పర్యావరణ, ఆరోగ్య మరియు భద్రత విషయములు మరియు జిఎన్‌హెచ్‌సిపి వారి ఆదేశముల ప్రకారం అమలు చేయదగిన ప్రతిపాదనలు :

ఎ) పర్యావరణ (రక్షణ) చట్టం, 1986 మరియు సవరణలతో

బి) పర్యావరణ (రక్షణ) నిబంధనలు, 1986 మరియు సవరణలతో

సి) పర్యావరణ ప్రభావము అంచనా ప్రకటన, 2006 మరియు తదుపరి సవరణలతో

డి) రాష్ట్ర వృక్ష సంరక్షణ చట్టం మరియు / లేదా వృక్షములు నరుకు నిబంధనలు, అములులో ఉన్న ఏదేని.

(ఇ) జల (నిరోధము మరియు కాలుష్య నియంత్రణ)నిబంధనలు 1975

జి) రాష్ట్ర భూగర్భ చట్టం మరియు నిబంధనలు, అములులో ఉన్న మరియు బూగర్భ జల సంగ్రహణం మార్గదర్శకములు, 2012

(హెచ్) వాయు (నిరోధము మరియు కాలుష్య నియంత్రణ) నిబంధనలు 1981

ఐ) వాయు (నిరోధము మరియు కాలుష్య నియంత్రణ) నిబంధనలు 1982

Print to PDF without this message by purchasing novaPDF (http://www.novapdf.com/)

జె) శబ్ద కాలుష్యము (నియంత్రణ మరియుఅదుపు) నిబంధనలు 2000, సవరణలతో

కె) భవనము మరియు నిర్మాణము పనివారాలు (ఉపాధి పరిస్థితులు సేవల నిబంధనలు) చట్టం 199

యల్) నిర్మాణము మరియు వృధా నిర్మూలన నిర్వహణ నిబంధనలు, 2016

యమ్) ప్రమాద మరియు ఇతర వృధాలు (నిర్వహణ మరియు అమలు) నిబంధనలు, 2016

యన్) పేలుడు చట్టం 1884 మరియు పేలుడు నిబంధనలు 2008

ఓ) గనుల చట్టం 1952 మరియు సవరణలతో చిన్న మినరల్ మరియు రాయితీ నిబంధనలతో, రాష్ట్ర మినరల్ (హక్కులు మరియు పన్నులు) చట్టం అమలులో ఉన్న.

<u>ఇతర జాతీయ చట్టములు మరియు నిబంధనలు :</u>

31) జిఎన్‌హెచ్‌సిపి వారి జోక్యం (ప్రమేయం)తో ప్రతిపాదిత ఇతర ముఖ్య చట్టములు, సవరణలతో సహా, పర్యావరణ, ఆరోగ్య మరియు రక్షణ సంబంధితములు.

ఎ) జల (నిరోధము మరియు కాలుష్య నియంత్రణ) సెస్ చట్టం 1977, సవరణలతో సహా.

(బి) జల (నిరోధము మరియు కాలుష్య నియంత్రణ) సెస్ చట్టం 1978 సవరణలతో

సి) ఈజ్‌మెంట్‌చట్టం 1882, సవరణలతో

డి) వెట్‌లాండ్ (సాగు మరియు నిర్వహణ) నిబంధనలు 2017

ఇ) ప్రజా బాధ్యత భీమా చట్టం 1991 సవరణలతో

జి) ఫ్లైయాష్ ఉపయోగం ప్రకటన - నవంబర్ 3, 2009 మరియు జనవరి 25, 2016 నాటి సవరణలతో

హెచ్) రసాయనముల ప్రమాదములు (అత్యవసర రూపకల్పన, సంసిద్ధత మరియు స్పందన) నిబంధనలు, 1996

ఐ) తయారీ, నిల్వ మరియు ప్రమాదకర రసాయనముల దిగుమతి (సవరణ) నిబంధనలు, 2000 సవరించబడిన

జె) ఘన వ్యర్థ నిర్వహణ నిబంధనలు 2016 సంవరించబడిన

కె) ప్లాస్టిక్ నిర్వహణ నిబంధనలు 2016 సవరించబడిన

యల్) బ్యాటరీలు (నిర్వహణ మరియు అమలు) నిబంధనలు 2001 సవరించబడిన

యమ్) పెట్రోలియం నిబంధనలు 2002, సవరించబడిన

యన్) గ్యాస్ సిలండర్ నిబంధనలు, 2004 సవరించబడిన

ఒ) పురుగు మందుల చట్టం, 1968 మరియు పురుగు మందుల నిబంధనలు, 1971 మరియు సవరించబడిన

పి) మోటారు వాహనముల చట్టం 2019 (మరియు రాష్ట్ర వాహన చట్టం, అమలులో ఉన్న)

క్యూ) పి) మోటారు వాహనముల నిబంధనలు 2019 (మరియు రాష్ట్ర వాహన చట్టం, అమలులో ఉన్న)

32) పర్యావరణ సమస్యలు రహదారి నిర్మాణంలో సాధారణంగా సమానత్వం, భద్రత మరియు ప్రజా ఆరోగ్య సంబంధితంగా ఉండి, జిఎన్‌హెచ్‌సిపి వారి ఈ క్రింది చట్టాలు అమలగుతాయి.

ఎ) పనివారల యొక్క పరిహారం చట్టం 1923 : ఇందు ప్రమాద సమయంలో సంభవించే గాయాల నష్టపరిహారం, పనికాల సమయంలో చెప్పబడింది.

బి) ఒప్పంద కూలీలు (నిబంధనలు మరియు నిర్మూలన) చట్టం 1970, ఇందులో గుత్తేదారునిచే చేయబడు సంక్షేమ కార్యక్రమముల గూర్చి చెప్పబడింది.

సి) కనీస వేతన చట్టం 1948 - ఇందులో యజమానిచే సంబంధిత ప్రభుత్వము వారిచే నిర్ణయించబడిన కనీస వేతనముల గూర్చి అంతకు తక్కువగాకుండా చెల్లింపు గూర్చి చెప్పబడింది.

డి) వేతన చెల్లింపు చట్టం 1936, ఇందులో వేతనములు చెల్లింపు తేది, మినహాయింపుల గూర్చి చెప్పబడింది

ఇ) సమాన వేతన చట్టం 1979 : స్త్రీ, పురుషులకు సమాన వేతనం, మరియు స్త్రీల పట్ల ఎటువంటి వివక్షత చెల్లింపులో చేయరాదని చెప్పబడింది.

యఫ్) బాల్య కూలీలు (నిరోధము మరియు చట్టం) యాక్ట్ 1986, ముఖ్యంగా వయస్సులో ఉన్న వారి నియామకం, వారి నియామక విధి విధానాల గూర్చి, మరియు భవన మరియు నిర్మాణ రంగంలోని నిషేదాల గూర్చి చెప్పబడింది.

జి) అంతర్‌రాష్ట్ర పనివారల వలసలు (పని మరియు సేవా పరిస్థితుల చట్టం) చట్టం 1979 : ఇందులో అంతరాష్ట్ర పనివారల వలసలు, వారికి అందించిన గృహ, వైద్య సహాయం, రవాణా ఖర్చులు వారి ఇంటి నుండి పని ప్రదేశము వరకు వచ్చి పోవుటకు మొ॥నవి చెప్పబడింది.

Print to PDF without this message by purchasing novaPDF (http://www.novapdf.com/)

అనుసరించదగిన వరల్డ్‌బ్యాంకు విధానాలు :

33) వరల్డ్ బ్యాంకు వారి పర్యావరణం పరిరక్షించడానికి విధానాలను అభివృద్ధి చర్యలలో ప్రజలకు & పర్యావరణానికి అనవసరమైన ప్రమాద తగ్గించడానికి & తీవ్రత తగ్గించుటకు ఉద్దేశించబడినవి. కార్యక్రమాలు & ప్రాజెక్టులను చేపట్టుటకు మరియు గుర్తించుటకు తయారు చేయుటకు ఈ విధానాలు మార్గదర్శకంగా వుండును. పర్యావరణ దృష్ట్యా జిఎన్‌హెచ్‌సిపి సందర్భంకి సంబంధించి దిగువ తెలిపిన విధానాలు సరిపోవును.

వరల్డ్‌బ్యాంక్ వారి యొక్క అనుసరించదగు రక్షణ విధానాలు :

| వరల్డ్‌బ్యాంకు విధానలు | వివరణ | అన్వయం | తీసుకొనవలసిన కొలమానలు |
|---|---|---|---|
| పర్యావరణ అంచనా : ఓపి 4.01 | ఒక ప్రాజెక్ట్ పరిసరాలలో వ్యతిరేక పర్యావరణ ఫలితం ముఖ్యంగా కలగజేయునది అయినచో ఈ విధానం ఉపయోగపడును. కేటగిరి ఎ ప్రాజెక్టులకు సంపూర్ణ ఇఎ కావలెను. దీనితో ప్రాజెక్ట్ ప్లానింగ్, డిజైన్, అమలు & చర్యలకు పర్యావరణ కొలమానాలు సమగ్ర పరచవలెను. | ఈ ప్రాజెక్ట్ పర్యావరణపరిస్థితులపై ప్రభావం చూపుతాయి అనగా అవి రోడ్డు ప్రక్కనే చెట్లు, మొక్కలు, నీటి వనరులు, నీటి సరఫరా నిలయాలు, సున్నిత స్వీకర్తలు రోడ్డు ప్రక్కన ఉన్నవి & కొండవాలులో ఉనవి అదనంగా గాలి నీరు పరిశుభ్రదత. | ' ప్రాజెక్ట్ ప్లానింగు, డిపిఆర్ ఏర్పాటు & ప్రాజెక్టు అమలులకు ప్రాజెక్ట్ ప్లానింగ్ నందు ఇఎంఎఫ్‌ను అమలు చేయవలెను.<br>' ఇఎ మరియు కాండార్‌కు ప్రత్యేకమయిన ఇఎంపిలను తయారు చేసుకొనవలెను.<br>' బిడ్డింగ్ పత్రములలో (షెడ్యూలు ద్వారా) ఇఎస్ అవసరములు & ఇఎంపిలను పొందగల విధానంను కావలసిన పర్యావరణం కొరకు అందజేయవలెను. |
